AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
శుక్రవారం 27, జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 236 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily

9493408587
AKNR'S Technologies
Software Training with Placement
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

## ఉద్యోగులకు గుడ్ న్యూస్



రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల

దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డే ఈ మూడేళ్లు



ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

## డ్రగ్స్ కేంద్రంగా మారొద్దు



- యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి
- డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు




వార్త 2లో

మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు.



## బోనాల సందడి

### గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.



వివరాలు 2లో..

## డ్రగ్స్ లభిస్తే మేనేజ్‌మెంట్లదే

సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

## ప్రాజెక్టులను పట్టించుకోట్లే

- జూరాల రోప్ తెగిపోవడమే ఇందుకు నిదర్శనం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.



4



## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

2



## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

2

### అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది.

## రైతులకు పసుపు బోర్డు బహుమతి



- 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా
- నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి

2

నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.



## బక్రీద్‌లో ఎన్ని గోవులను రక్షించారు

వార్త 4లో

# ఉద్యోగులకు గుడ్ న్యూస్

## రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల

## దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డే ఈ మూడేళ్లు

## ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# రైతులకు పసుపు బోర్డు బహుమతి

## 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా

## నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.



# డ్రగ్స్ కేంద్రంగా మారొద్దు

## యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి

## డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే



మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి' అని దిల్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్‌లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై మాట్లాడాలనిపించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. మీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి. మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి. విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం'అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. 'మీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరపున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగుచేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం' అని అన్నారు.

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

## చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా

## ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

:తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం' అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,' అని అన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి' అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

# జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

## అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావిరిటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్‌ఎక్స్ డ్రాగన్ ÷÷-లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్ఎస్ ని చేరుకోవడానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. ఆక్సియం-4 బృందం ఐఎస్ఎస్‌లో దాదాపు 14 రోజులు ఉంటారు. అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి పనిచేస్తారు. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్సపరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నియెవ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ చేరుకున్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు.

# డ్రగ్స్ లభిస్తే మేనేజ్‌మెంట్లదే

## ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే

## అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి

## మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు

## డ్రగ్స్ వ్యవిరేక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. స్జబెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి

## గత మూడేళ్లుగా కళాశాల విద్యార్థులకు చదువులు పూర్తైన అందని స్కాలర్షిప్పులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేష విమర్శించినారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేష మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే



ఇంజనీరింగ్,ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా ప్రభుత్వమే పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తుందని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల లబ్ధిదారుల సంఖ్యను 300 నుండి 800 కి పెంచే ప్రతిపాదన ఫైల్ పై ముఖ్యమంత్రి సంతకం చేయకుండా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. బీసీ విద్యార్థుల పట్ల ప్రభుత్వ వైఖరి ముఖ్యమంత్రి వైఖరి బిసి విద్యార్థులకి తీవ్ర నష్టం చేసే విధంగా ఉందని అభిప్రాయపడినారు. ఇప్పటివరకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్,డాక్టర్ పాలడుగుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుతో జీవితాలు చిత్తు - యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

## రాపోలు నవీన్ కుమార్.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత.డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలి అని రాపోలు నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నేరేడుచర్ల గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు నిర్వహించిన కార్యక్రమం లో మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, జీవితంలో ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, చదువుపై దృష్టి పెట్టి, లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని , జీవితంలో పైకి రావాలని కోరారు. చదువుకునే వయసులో యువత, చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో, మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వెంకట రమణ షోయబ్, నాగరాజు, ఇంజమూరి రాజేష్, సతీష్ పెరుమాళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొలన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట నరసింహం, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ తోట యోగానందం ల తల్లి తోటరాదమ్మ అనారోగ్యంతో గురువారం మరణించగా బిఆర్ఎస్ నాయకులు మృతురాలి పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, కోలన్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగళ నర్సయ్య, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, కడుదుల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాల బారిన పడొద్దు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

యువత భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల బారిన పడద్దని వరంగల్ జిల్లా కలెక్టర్ డా, సత్య శారద విద్యార్థులకు సూచించారు. గురువారం వరంగల్ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎంజీఎం నుండి పోచమ్మ మైదానం వరకు నిర్వహించిన ర్యాలీని మేయర్,కలక్టర్ లు ఎంజీఎం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ పోచమ్మ మైదాన్ చేరిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ కలక్టర్ మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విషయం అర్థం చేసుకుని అభివృద్ధి చెందాలని అన్నారు.డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని, విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని,20 ఏండ్ల వరకు చదువు,స్పోర్ట్స్,యోగ పై దృష్టిపెట్టాలని,కోరారు.విద్యార్థుల ు,యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉందాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలని. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉందాలని. డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా ఉందాలని, డ్రగ్స్ పై కఠిన చర్యలుతీసుకొంటున్నామని,ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించగా విద్యార్థులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.






# పర్మిషన్ లేని పాఠశాలను సీజ్ చేయాలి

## ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దందాని అరికట్టాలి

## ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్



**మిర్యాలగూడ, జూన్ 26 అక్షిత ప్రతినిధి :**

ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ ఆఫీస్ లో డిఎఓ శ్రీనివాస్ శర్మకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సభ్యుడు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో పుట్టగొడుగులెక్క పర్మిషన్ లేని పాఠశాలలు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు తక్షణమే పర్మిషన్ లేని పాఠశాలపై చర్యలు తీసుకొని యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు అదేవిధంగా పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠలశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా ఆకర్షణీయ పదాల పేర్లతో వేలాది రూపాయలతో పుస్తకాలను అంగట్లో సరుకు లెక్క అనుకుంటున్నా పట్టించుకోని విద్యాధికారులు. అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ స్కూల్లోనే అమ్ముతున్న విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ పూర్తిస్థాయిలో పాఠ్యపు స్తకాలు అందించాలని, రెండు జతల యూనిఫాం ఇవ్వాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బిస్మిల్లా, మోహన్, సర్దార్, రాజు, బన్నీ, సిపాయి పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలుగా మరొద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మరొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్. వీ. ఎస్ కళాశాలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన భాధ్యత మనందరి పై వుందని. మత్తు పదార్థాలకు యువత దూరంగా వుండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని. యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే



దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.జిడబ్ల్యూఎంసి కమిషనర్ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు. అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం సంఘటితం అవుతామని, సమాజం నుండి మాదక ద్రవ్యాలను తరిమి వేద్దామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు నర్సింహా రావు, కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు రవికుమార్, శివకుమార్, రంజిత్ కుమార్, కేంద్ర సాహిత్య అవార్డు అంపశయ్య నవీన్, ఆచార్య రవికుమార్, అనిత ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి...!

## డ్రగ్స్ పై పోరాటం సలిపేందుకు యువత సైనికులు లాగా సన్నద్ధం అవ్వాలి...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం,



అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని... జనగామ చౌరస్తా లో ఏర్పాటు చేసిన ర్యాలీని... డిసిపి రాజమహేంద్ర నాయక్ ఏ.ఎస్.పి. పండరి నితిన్ చేతన్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొని... పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు... అత్యధిక సంఖ్యలో పాల్గొనగా బస్టాండ్ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నెహ్రూ చౌక్ మీదుగా కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని... డ్రగ్స్ ఫ్రీ సమాజం కోసం జాగృతి పోస్టర్ ని ఆవిష్కరించారు. విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై మత్తు పదార్థాల పట్ల విరక్తిని కలిగించేలా వీడియోలను ప్రదర్శించి అవగాహన పరిచారు.డ్రగ్స్ వ్యతిరేక సంతకాల ప్రచారం, డ్రగ్స్ కు నో.. జీవితానికి ఎస్ అనే నినాదం...ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... యువత డ్రగ్ రహిత సమాజం కొరకు ఉద్యమంలా పోరాడాలని, ప్రతి విద్యార్థి యుద్ధ సైనికుడుగా సమరం సాగించాలని పిలుపునిచ్చారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాచారం అందించుటలో ప్రతి ఒక్కరు సహకారం అవసరమన్నారు. డ్రగ్స్ వినియోగిస్తున్న వారి వివరాలను తెల్ల కాగితంపై రాసి పోస్ట్ బాక్స్ లో వేయాలన్నారు. అలాగే ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ఇస్తామన్నారు. డ్రగ్ అలవాటుగా మారితే సమాజం భ్రష్టు పట్టిపోతుందని, యువత పెడ ద్రోవన పడుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. అందుచేత డ్రగ్స్ వినియోగ ప్రాంతాలైన బస్టాండ్ రైల్వే స్టేషన్స్ వంటి ప్రాంతాల్లో యువత నిఘా పెంచి అరికట్టేందుకు సహకరించాలన్నారు. అదేవిధంగా ట్రాఫికింగ్ దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నామని పిల్లలు, మహిళలు అక్రమ రవాణా కాకుండా అనుమానితుల వివరాలు తెలియజేస్తూ నిరంతరం అప్రమత్తతో ఉండాలన్నారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. విద్యార్థుల అవగాహన కొరకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. కేజీబీవీ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.మత్తు పదార్థాలను దరిచేరనీయమని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జునరావు, పోలీస్ శాఖ అధికారులు, సైకాలజిస్టులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో యూపిఎస్సి సివిల్స్ ఉచిత శిక్షణ

## -ఖమ్మం ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ బంజరాహిల్స్ హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న యూపిఎస్సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్- కమ్-మెయిన్స్) కోచింగ్ ప్రోగ్రాం కొరకు 2025-26 సంవత్సరమునకు తెలంగాణ లోని 33 జిల్లాల నుండి ఎస్సీ ఎస్టీ బిసి బిసి ఈ పిడబ్ల్యూడి నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.ఆన్ లైన్ లో టీ ఎస్ స్టడీసర్కిల్ వెబ్ సైట్ ద్వారా డైరెక్టర్ టిజిఎస్ సి స్టడీ సర్కిల్ రోడ్ నెంబర్ 14 కెబిఆర్ పార్క్ బంజారాహిల్స్ హైదరాబాద్-500034 వారికి 18-06-2025 నుండి 07-07-2025 లోపు తమ తమ అప్లికేషన్స్ ను సమర్పించవలెనని డైరెక్టర్ ఎ. నరసింహ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసినట్లు డిప్యూటీ డైరెక్టర్ సెక్రటరీ ఆఫ్ టిజిఎస్సి స్టడీ సర్కిల్ ఖమ్మం కస్తాల సత్యనారాయణ తెలియజేసినారు.దరఖాస్తుదారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరంనకు 3 లక్షలకు మించరాదని ఏదైన గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై యుండవలెనని ఇది ఫుల్ టైం రెసిడెన్షియల్ కోర్స్ మరియు టిజిఎస్ సి స్టడీ సర్కిల్ హైదరాబాద్ నందు 10 నెలల వ్యవధికి ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రాం గనుక దరఖాస్తుదారుడు ఉద్యోగిగా ఉండరాదని తెలియజేయడమైనది. అదే విధంగా 13-07-2025 జరిగే ప్రవేశ పరీక్ష ద్వారా అభ్యర్థులు ఎంపిక నిర్వహించబడుతుంది. ఎంట్రన్స్ టెస్ట్ ఇంగ్లీష్ మీడియం లో ఉంటుందని సమయం పరీక్ష కేంద్రం హాల్ టికెట్స్ డౌన్ లోడ్ వగైరా విషయాలు తదుపరి తెలుపబడునని తెలియజేయడం జరుగుతుంది.ఇతర సమచారం కొరకు టిజిఎస్సి స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిని గాని 040-23546552/81216 26423/9032077276 నెంబరు ను సంప్రదించగలరని తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ‘చీకటి’ యధాతథం

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతా యి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్ధాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.



ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు. ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి...!

### నిత్యం రివ్యూ,పర్యవేక్షణ చేస్తున్న కలెక్టర్...!!

### పంచతంత్ర థీమ్ తో పార్క్..!!!

### జనగామ పట్టణం కి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్...!!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంకి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్ గా కనపడేలా అభివృద్ధి పనులు జరగాలని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు .గురువారం , పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్



బాషా షేక్ సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంట ను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేయాలనీ,సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి,నెల రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు,వాకింగ్



ఏరియా , లైటింగ్, ఫెన్సింగ్,ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాల వల్ల చెరువు పూడికతీత పనులు ఆలస్యం కావడం వల్ల సివిల్ వర్క్స్ చేసేందుకు వీలు కాలేదని.. ఇప్పుడు వర్షాలు తగ్గడంతో పూడికతీత పనులు పూర్తయ్యాయని.. దీంతో సివిల్ వర్క్స్ వేగవంతం కావాలన్నారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి.. పట్టణ వాసులకు బతుకమ్మ కుంట ని వాడుకలోకి తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ మహిపాల్ పాల్గొన్నారు.

# ప్రాజెక్టులను పట్టించుకోట్లే

### జూరాల రోప్ తెగిపోవడమే ఇందుకు నిదర్శనం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉధృతి దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉదృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వట్టెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగి వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఎ÷-లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బక్రీద్‌లో ఎన్ని గోవులను రక్షించారు

### డిజిపికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

బక్రీద్ సందర్భంగా పోలీసులు ఎన్ని ఆవులను రక్షించారని డీజీపీకి బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ లేఖ రాశారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. జంతువుల రవాణా, వధకు ఎన్ని పశువైద్య ధృవీకరణ పత్రాలు జారీ చేశారు? రాష్ట్రవ్యాప్తంగా అక్రమ గోవధను ఆపడానికి ఎలాంటి దీర్ఘకాలిక చర్యలు అమలు చేయబడుతున్నాయి? అని అడిగారు. ‘పెద్ద ఎత్తున అక్రమ గోవధ అనేది శాంతిభద్రతల సమస్య మాత్రమే కాదు. ఇది మన సమాజం యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక నిర్మాణంపై ప్రత్యక్ష దాడి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో గోవులను రక్షించడానికి , గో రక్ష కమిటీలను స్థాపించడానికి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ దార్శనికతను గౌరవించాలని, సంవత్సరంలో 365 రోజులు గో సంరక్షణ చట్టాలను అమలు చేయడానికి చురుకైన చర్యలు తీసుకోవాలని నేను మీ శాఖను కోరుతున్నాను.‘ అని డీజీపీకి రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రస్తావించారు. వివాదాస్పద వ్యాఖ్యలతో తరుచూ వార్తల్లో నిలిచే గోషా మహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఇటీవల ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తెలంగాణలో కొత్త గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించిన రాజాసింగ్.. దీనిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

# పాన్ మసాలా ప్రకటనలు నిషేధించాలి

### స్టార్ హీరోలు ప్రకటనలకు దూరంగా ఉండాలి

### సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

**గుంటూరు, అక్షిత ప్రతినిధి:**

పాన్ మసాలా ప్రకటనలను ఎందుకు నిషేధించరని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ప్రశ్నించారు. ఈ ప్రకటనల్లో స్టార్ హీరోలు పాల్గొనడం దారుణమని అన్నారు. పాన్ మసాలా కొనమని హీరోలు, హీరోయిన్స్ ప్రచారం కల్పించడం బాధాకరమన్న ఆయన.. పాన్ మసాలా తయారీ కేంద్రాలను గుర్తించి సీజ్ చేయాలని సూచించారు.. గుంటూరులో ఆయన మాట్లాడుతూ.. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు.. రాష్ట్రంలో గంజాయి సాగును గుర్తించి వాటి మూలాలను నిర్మూలించాల న్నారు.. పాన్ మసాలాతోపాటు 10 రూపాయలు అదనంగా ఇస్తే కిందనుండి మరో చిన్న ప్యాకెట్ తీసి బై వన్ గెట్ వన్ లాగా ఇస్తున్నారు. చిన్న ప్యాకెట్లు వలన చాలా ప్రమాదం ఉంది. క్యాన్సర్ బారిన పడే ప్రమాదం లేకపోలేదని హెచ్చరించారు.. కేంద్రం చంద్రబాబు చేతుల్లో ఉంది కాబట్టి గుట్కా, పాన్ మసాలా తయారీ, ఉత్పత్తి కేంద్రాలను కట్టడి చేయాలని సూచించారు సీపీఐ నారాయణ.. చిన్న చిన్న షాపులను, వ్యక్తులను పట్టుకుంటూ వీధిలో నాటకాలు వేస్తే ఉపయోగం ఉండదన్నారు.. ఇక, గతంలో అమరావతి రాజధాని కోసం 30 వేల ఎకరాలను తీసుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో అమరావతి రాజధాని అభివృద్ధి కుంటుపడింది.. మరల చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతి రాజధానికి పునర్జన్మ వచ్చిందన్నారు.. కేంద్ర ప్రభుత్వం సహకారంతో చంద్రబాబు ఏడాదిగా పరిపాలన చేస్తున్నారు.. అమరావతి రాజధాని నిర్మాణం కోసం మరో 40 వేల ఎకరాలు కావాలని చంద్రబాబు మాట్లాడడం బాధాకరం.. రైతులు మరలా భూములు ఇచ్చేందుకు ఆసక్తిగా లేరన్నారు.. గతంలో ఇచ్చిన భూములకు సంబంధించి నిర్మాణాలు చేపట్టి, డెవలప్మెంట్ చూపిస్తే రైతులు ఆసక్తిగా మరో 40 వేల ఎకరాలు ఇచ్చేందుకు ముందుకు వస్తారని పేర్కొన్నారు.. పంటలు పండే భూములను ఈ విధంగా చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థలో ఆహార సమస్యలు వస్తాయి.. సూపర్ సిక్స్ హామీలలో తల్లికి వందనం ఒక్క పథకం అమలు చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అలివి కానీ హామీలు ఇచ్చారన్నారు.. గత ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం నుండి కోలుకోవడానికి సమయం పడుతుంది.. కూటమి ఏడాది పాలనలోనే అన్ని చేయమని మేము అడగడం లేదు.. అమరావతి రాజధానిలో విమానాశ్రయం రావాలన్నారు నారాయణ.. గన్నవరం విమానాశ్రయం చాలా చిన్నది ఇప్పటికే సరిపోవడం లేదు.. చంద్రబాబు చేస్తున్న హడావుడికి అమరావతి రాజధాని ప్రాంత ప్రజలకు నమ్మకం కలగడం లేదు.. పోలవరం ప్రాజెక్టు అంచనాలను మార్చేశారు. జగన్ తప్పిదాలు వలనే పోలవరం ప్రాజెక్టు అంచనాలు మారాయని చెప్తున్నారు.. జగన్ తప్పులు చేశారు కాబట్టే ప్రజలు 11 సీట్లు ఇచ్చారన్నారు. ఇక, సముద్రంలోకి వెళ్లే నీటిని తెలంగాణ, ఆంధప్రదేశ్ రాష్ట్రాలు సమన్వయంగా వాడుకోవాలని సూచించారు.. బీజేపీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంది.. 2029లోగా కులగనన జనగణన జరిగి తీరాలన్నారు.. త్వరలో జరిగే సీపీఐ జాతీయ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఆందోళన కార్యచరణ రూపొందిస్తాం అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## ఆట



# రెండో టెస్టుకు మరింత పక్కాగా.. ఇంగ్లండ్ స్క్వాడ్‌లో వరల్డ్ కప్ హీరో..!



**అక్షిత ప్రతినిధి :**

అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో సూపర్ విక్టరీ కొట్టిన ఇంగ్లండ్ రెండో టెస్టులోనూ విజయంపై కన్నేసింది. సిరీస్‌లో తమ జోరు కొనసాగించాలనుకుంటున్న బెన్ స్టోక్స్ బృందం పేస్ బలాన్ని మరింత పెంచుకుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగబోయే తదుపరి టెస్టు కోసం డేంజరస్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ను తీసుకుంది. తద్వారా లీడ్స్ టెస్టులో అనుభవలేమితో భారత బ్యాటర్లకు కళ్లెం వేయలేకపోయిన బౌలింగ్ దళాన్ని పటిష్టం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత దేశం తరఫున ఆర్చర్ వైట్ జెర్సీ వేసుకోబోతున్నాడు.తొలి టెస్టులో టీమిండియాపై రికార్డు ఛేదనతో విజయం సాధించిన ఇంగ్లండ్ రెట్టించిన ఉత్సాహంలో ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో విక్టరీతో సిరీస్‌లో తమ ఆధిక్యాన్ని పెంచుకోవాలని భావిస్తోంది స్టోక్స్ సేన. దాంతో, గురువారం ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు 15 మందితో కూడిన తుది స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. ఇందులో 2019 వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆర్చర్‌కు చోటు లభించింది.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

## మత్తు పదార్థాలు వాడకం ప్రమాదకరం

## మత్తు పదార్థాలకు ఎవరు బానిస కావొద్దు

## డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మిద్దాం

## మత్తు పదార్థాల వాడకంపై అవగాహన సదస్సులు నిర్వహించాలి మంత్రి సీతక్క.

**ములుగు అక్షిత బ్యూరో,**

యువతి యువకులు మత్తు పదార్థాలను వాడకుండా అన్నిచోట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలని, మత్తు పదార్థాలను వాడకం చేయడం ఒక భూతం లాంటిదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నేటి సమాజాన్ని డ్రగ్స్ భూతంలా పట్టి పీడిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో కొందరు అక్రమార్కులు వ్యాపారాత్మక ధోరణిలో పసి పిల్లలకు చాకోలెట్స్ రూపంలో డ్రగ్స్ ను అలవాటు చేయించి ఆ మత్తులోకి లాగేస్తుండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. దీన్ని సవాల్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహి%శీ%చడం జరుగుతుందని అన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు కావడం వలన వారి నిండు భవిష్యత్తు చీకటిలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. రాష్ట్రం లో కానీ, దేశంలో కానీ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల పై కూడా అత్యంత క్రూరంగా జరుగుతున్న లైంగిక దాడుల్లో డ్రగ్స్ తీసుకున్నవారే అధికంగా ఉంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే చాలా కష్టమైన విషయం కాబట్టి, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని, దీనిని విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకం చేయడం వల్ల కుటుంబాలు నాశనం కావడమే కాకుండా ఎంతో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతి యువకులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలు వాడకం చేయడంలో దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వాడకం వలన జరిగే అనారోగ్య సమస్యలపై యువత అవగాహన సదస్సు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో యాంటీ డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుందని, దీని వాడకం చేయడం వలన జరిగే నష్టాలపై సంబంధిత శాఖల అధికారులు పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అనే ఆలోచనతో యువత ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ పరిస్థితులను అవగాహన చేసుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి జీవితాన్ని కొనసాగించడానికి చెడు వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు. యువతే దేశ భవిష్యత్తు అని, మీ తల్లి తండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, ఈ దేశానికి గొప్ప ఆస్తిగా ఎదగాలని సూచించారు. చదువుతున్న యువతలో వారు స్వతహాగా మంచి ఆలోచనతో ఉన్నా కూడా చుట్టూ ఉన్న సహచరుల ప్రభావం వల్ల చాలా మంది సిగరెట్, గంజాయి వంటిడ్రగ్స్ కి అలవాటు అయ్యే ప్రమాదం ఉందని, ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటి నుండి దూరం కావడం చాలా కష్టం, సమాజం కూడా ఇలాంటి వారిని చిన్న చూపు చూస్తుంది. ఇలా డ్రగ్స్ కి బానిస అయిన వారిని బయటకు తీసుకు రావడానికి కేవలం కౌన్సిలింగ్ అనే ఒక మార్గం మాత్రమే ఉందని, ఎవరినైనా అలాంటి పరిస్థితుల్లో గుర్తిస్తే టీ జీ ఏ ఎన్ బి, నషా ముక్త్ భారత్ అభియాన్ విభాగాలను సంప్రదించాలని అన్నారు. ఒక అందమైన జీవితం మీ కోసం ఎదురుచూస్తుంది దానిని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్ పి శబరీష్ మాట్లాడుతూ, అందరం కలిసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని సందేశం ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. డ్రగ్స్ అంటే గంజాయి మాత్రమే కాదని సిగరెట్, గుట్కా, జర్దా అది ఏ రూపంలో ఉన్నా డ్రగ్స్ గానే భావించాలని తెలిపారు. కంట్రోల్ గా డ్రగ్స్ తీసుకుంటున్నాం అనుకునే వాళ్ళు కూడా వాటికి అలవాటైతే వారే డ్రగ్స్ కంట్రోల్ లోకి వెళ్తారని అన్నారు. ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటిని కొనుక్కోనే కోసం దొంగతనాలకు అలవాటు అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. చదువుల్లో టాపర్ గా ఉండి ఎంతో గొప్ప స్థానానికి వెళ్తార అని అనుకున్న వాళ్ళు కూడా ఊహించని స్థాయికి దిగజారి పోవడం జరుగుతుందని తెలిపారు. టీచర్లు, తల్లి తండ్రులు తమ పిల్లల చదువులపై దృష్టి పెట్టాలని, వారి క్రమశిక్షణ, ప్రవర్తన లో ఏవిధమైన మార్పులు గమనించినా తగిన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ చేస్తున్న యజ్ఞం లో భాగస్వామ్యం కావాలని ప్రజలను కోరారు.అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు డ్రగ్స్ వాడటం వాళ్ళ కలిగే నష్టాలపై ప్రదర్శించిన నాటిక కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్ పి ల తో కలిసి జెండా ఊపి ఈ యాంటీ డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీని ప్రారంభించగా జిల్లాలోని వివిధ ప్రాంతలనుండి విచ్చేసిన దాదాపు 1500 మంది యువత, విద్యార్థినీ, విద్యార్థులు తంగేడు మైదానం నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఈ యాంటీ డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి,అదనపు ఎస్పీ సదానందం, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సంబంధిత అధికారులు,యువత, పాల్గొన్నారు.





# మహీంద్రా విశ్వవిద్యాలయం, ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హాస్పిటాలిటీ భాగస్వామ్యం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్, ఇటలీలోని ప్రముఖ ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హాస్పిటాలిటీకి చెందిన సీఏఎస్టీ అలిమెంటితో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ భాగస్వామ్యంపై మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదూరి, సీఏఎస్టీ అలిమెంటి సీఈఓ క్రిస్టియన్ కాంటలుప్పి సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా స్కూల్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్, సీఏఎస్టీ సంయుక్తంగా ఇటాలియన్ గాస్ట్రోనమీ, ఇటాలియన్ పేస్ట్రీ ఆర్ట్స్ పై ప్రత్యేక మూడు నెలల షార్ట్ టర్మ్ కోర్సును అందించనున్నాయి. పాకశాస్త్రంపై ఆసక్తి, ప్రొఫెషనల్ గా ఎదగాలనుకునే వారికి ఈ కోర్సు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కోర్సు విశిష్టత ఏమిటంటే, ఇటలీకి చెందిన ప్రముఖ చెఫ్‌లు, పాకశాస్త్ర నిపుణులు స్వయంగా హైదరాబాదులోని మహీంద్రా విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో తరగతులు నిర్వహిస్తారు. దీంతో భారత్‌లోని విద్యార్థులు ఇటాలియన్ పాకశాస్త్ర సంప్రదాయాలు, ప్రాంతీయ ప్రత్యేకతలను తెలుసుకోవచ్చు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదూరి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు అనుభవపూరిత అభ్యాసం, అంతర్జాతీయ పరిచయం, సాంస్కృతిక మార్పిడులతో కూడిన ఓ విశిష్టమైన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. ఆతిథ్య రంగంలో యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందన్నారు.

నైపుణ్యం తరగతుల వరకే పరిమితం కాకూడదన్నారు. విభిన్న అంశాల సమన్వయం, ప్రాక్టికల్ పరిజ్ఞానంతో ఉండాలన్నారు. పాఠ్య ప్రమాణాలు మెరుగుపరచడం, అకడమిక్ భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం నిర్మాణాత్మక పద్ధతులు అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్ డీన్ షెఫ్ కే తిరుజ్ఞాన సంబంధం మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ప్రామాణిక పాకశాస్త్ర విద్యను అందించాలన్న మా నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనమన్నారు. పాకశాస్త్ర శిక్షణలో సీఏఎస్టీ ప్రమాణాలు, ఆతిథ్య రంగంలో తదుపరి తరం నిపుణులను తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని బలపరుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఏఎస్టీ అలిమెంటి సీఈఓ క్రిస్టియన్ కాంటలుప్పి మాట్లాడుతూ ఇటాలియన్ పాకశాస్త్ర నైపుణ్యాన్ని భారతీయులకు చేరవేయడానికి మహీంద్రా యూనివర్సిటీతో చేతులు కలపడం ఆనందంగా ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యాలు, ప్రపంచ సాంస్కృతిక దృష్టితో నూతన తరం పాకశాస్త్ర నిపుణులను తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యమన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం విద్యా సంస్థల మధ్య ఒప్పందం కాదన్నారు. అది పాకశాస్త్ర విద్యలో ఆవిష్కరణ, ఉత్సాహం, శ్రేష్ఠత కోసం ఒక నిబద్ధత అన్నారు. ఈ ఒప్పందం ద్వారా స్కూల్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇటలీలోని సీఏఎస్టీ క్యాంపస్‌లో విద్యను అభ్యసించే అవకాశం పొందుతారు. ఈ కార్యక్రమంలో సీఏఎస్టీ అలిమెంటి అకడమిక్ మేనేజర్ అన్నా మారియా స్కాటెనా, అకడమిక్ బిజినెస్ గ్రోత్ కన్సల్టెంట్ సన్నీ మెనన్ పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# జియోతో నష్టాలే అన్నారు

## అయినా ముందుకెళ్లాను.. నా జీవితంలో అతిపెద్ద రిస్క్ అదే

## రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ


**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

రిలయన్స్ జియో.. భారతీయ టెలికం రంగంలో గేమ్ ఛేంజర్. జియో రాకతో దేశీయ టెలికం పరిశ్రమ ముఖచిత్రమే మారిపోయింది మరి. అయితే జియో ఆలోచన తెరపైకి వచ్చినప్పుడు తన చుట్టూ ఉన్న చాలామంది విశ్లేషకులు.. అది సఫలం కాదని, ఆర్థికంగా నష్టపోతావని హెచ్చరించినట్టు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ నాటి పరిస్థితులను ఇప్పుడు గుర్తుచేసుకున్నారు. 'మెకిన్సే అండ్ కో'కు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అంబానీ మాట్లాడుతూ.. '2016లో రిలయన్స్ జియోతో దేశీయ టెలికం ఇండస్ట్రీలోకి మళ్లీ రావడం నా జీవితంలో నేను చేసిన అతిపెద్ద రిస్క్' అని విశదీకరించారు. ఆ సమయంలో చాలామంది విశ్లేషకులు జియో ను ఓ విఫల ప్రయత్నంగా అభివర్ణించారని, దానివల్ల నష్టపోతావంటూ హెచ్చరించారని చెప్పుకొచ్చారీ ఆసియాలోనే అత్యంత శ్రీమంతుడు. అయితే ఒకవేళ ఆ అంచనాలే నిజమై, నష్టాలే ఎదురైనా భారతీయ డిజిటలైజేషన్‌లో జియో కీలకపాత్రనే పోషించగలదన్న నమ్మకంతో ముందుకు నడిచినట్టు వివరించారు.

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి

## సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్.

ములుగు అక్షిత బ్యూరో,



ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని ఆంధ్రజ్యోతి విలేఖరి చల్ల కొండ శ్రీకాంత్ రెడ్డి పై దాడికి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలనీ ములుగు జిల్లా సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ అధికారులను ఒక ప్రకటనలో కోరారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు నిరంతరం వారధి గా పని చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అహర్నిశలు ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందంగా పనిచేస్తున్న కలం కార్మికుల పై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రవి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలకు సకరించండి

## -ఖమ్మం లో బీసీ భవన్ ని ప్రారంభించండి

## -మంత్రి తుమ్మల కి వినతి



ఖమ్మం/అక్షిత బ్యూరో :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రాజకీయ రిజర్వేషన్ల అమల కు సకరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణామాచారి ఆ సంఘ నాయకులతో కలిసి శ్రీనివాస్ ఖమ్మం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రని అందించారు. అనంతరం శ్రీనివాస్ మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా 42% రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వార మాత్రమే బీసీ లకు నాయ్యం చేసిన వాళ్ళు అవుతారు అన్ని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ లకు తీవ్ర అన్యాయం చేసింది అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నమ్మి తెలంగాణ బీసీ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి అధికారంలో కి తీసుకువచ్చారు అని అయన గుర్తు చేశారు. ప్రతి మండలాన్ని యూనిట్ గా తీసుకొని 42%రిజర్వేషన్ లను అమలు చేయాలి అని వారు పేర్కొన్నారు.బీసీ రిజర్వేషనలను తేలకుండ నే హారిషరావు కిషన్ రెడ్డి లు కంగారు పడుతున్నారని వాళ్ళు మేక తోలు కప్పుకున్న తోడేలు అని ఆయన అన్నారు.ఈ కార్యాకమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి మండల నాయకులు ఎనుముల రాము యాదవ్ బయ్యారపు నరేంద్ర లాయర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను కోల్పోవద్దు



దుబ్బాక అక్షిత ప్రతినిధి:

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తొగుట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని తొగుట సీఐ లతీఫ్ తెలిపారు. ఎస్సై రవికాంత్ రావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన జీవితాలను కోల్పోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.నేర రహిత సమాజం గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి తీసుకున్న లేక విక్రయిస్తున్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 సమాచార అందించాలని తమ వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అంతకుముందు పాఠశాలల్లో నిర్వహించిన డ్రగ్స్ రహిత సమాజంపై అవగాహన వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన బాల్యమిత్రులు



రాయపర్తి అక్షిత ప్రతినిధి

పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రురాలి కుటుంబానికి తోటి మిత్రులు గురువారం ఆర్థిక సహాయం చేశారు. రాయపర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005 – 2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన ఐత రజిత తల్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా. తోటి మిత్రులు ఆమె దశ దినకర్మ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పదవ తరగతి బ్యాచ్ లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటామని తెలిపారు. 20 సంవత్సరాలు అవుతున్న కలిసి చదువుకున్న అభిమానాన్ని మరువకుండా ఇప్పటికి అందరూ ఐక్యతగా ఉండడం అభినందనీయం అని స్థానికులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పరమేశ్వర్, ఉండాడి సురేష్, టి మహేశ్వరి, ఐత రాజు,ఐత రాజేష్, ఉండాడి రవీందర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నేరస్థుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

చేర్యాల, అక్షిత ప్రతినిధి



:తెలంగాణ రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం అనే వాట్సాప్ గ్రూపును తయారుచేసి నాగర్ కర్నూల్ జిల్లా ఉరుగొండ మండలానికి చెందిన పిల్లెల శ్రీకాంత్ ఓపెన్ చేసి దాని ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారులను అందులో చేరేటట్టుగా చేసి, తర్వాత జాతీయ రియల్ ఎస్టేట్ సంఘం లోన్ ఇస్తారని అందులో చేరడానికి సభ్యత్వ రుసుము కింద 25 వేలు చెల్లిస్తే లోన్లు ఇప్పిస్తానని ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన చేర్యాల సిఐ ఎల్ శ్రీను, ఎస్ఐ నిరేష్ గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం గ్రూపులో నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన పిల్లెల శ్రీకాంత్ ఫోన్ ద్వారా గ్రూపు పెట్టగా ఇది నిజమేనని నమ్మి సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన వ్యక్తి నాకు లోన్ కావాలి అని తెలంగాణ రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం అనే వాట్సాప్ గ్రూప్లో అడగగా వెంటనే పిల్లెల శ్రీకాంత్ అతనికి ఫోన్ చేసి సభ్యత్వ రుసుము కింద 25000 వేలు పంపమనగా, అట్టి వ్యక్తి నిజమేనని నమ్మి అతనికి గూగుల్ పే ద్వారా రెండు విడతలుగా మొత్తం 25 వేల రూపాయలు పంపించాడు. అనంతరం పైసలు పంపినా అని శ్రీకాంత్ కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకపోవడంతో అతను మోసపోయానని తెలిసి చేర్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, ఇట్టి విషయం మీద సైబర్ క్రైమ్ కింద చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తిని గురువారం పట్టుకొని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

# శ్రీదేవి టాకీస్ అమీన్ పూర్ రోడ్ పనుల కి మంత్రి శ్రీధర్ బాబుచే శంఖుస్థాపన..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి





..చందా నగర్ డివిజన్ పరిధిలో నీ జాతీయ రహదారి (ఎన్ హెచ్ 65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 కి మీ పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులకు ఐటీ ,పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , కార్పొరేటర్లు శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ , డీసీ మోహన్ రెడ్డి ల తో కలిసి శంకుస్థాపన చేసిన పి ఎ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జాతీయ రహదారి శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 కి. మీ పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని , త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే ప్రజలకు అందుబాటులో కితీసుకువస్తామని పి.ఎ.సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కై గతంలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రూ.1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని గాంధీ తెలిపారు.చుట్టుపక్కల కాలనీ వాసులకు ,ప్రజలకు సాంత్వన చేకూరేల పనులు చేపడుతామని ,ఎన్నో ఏండ్ల సమస్య త్వరలోనే తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని, రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. , రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశామని గాంధీ తెలియచేసారు.అదేవిదంగా మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గతంలో కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ,మాకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని ,అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేయడం జరిగినది . ప్రత్యామ్నాయ రోడ్లు అడగడం జరిగినది అని వీటిని ప్రత్యేకంగా తీసుకోని నియోజకవర్గ అభివృద్ధికి ,ప్రజల ట్రాఫిక్ సమస్యల ఇబ్బందులను గట్టెకించే విధంగా కృషి చేస్తామని గాంధీ గారు తెలియచేశారు. కొత్త లింక్ రోడ్ల ఆవశ్యకత 1. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు. లి2. నల్లగండ్ల రత్న దీప్ సూపర్ మార్కెట్ నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు పనులు. 3. ముంబాయి జాతీయ రహదారి మై హోమ్ జ్యువెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్ మరియు లింక్ రోడ్డు పనులు. 4. మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్ మరియు లింక్ రోడ్డు పనులు. 5.మియాపూర్ నుండి పఠాన్ చెరువు వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టాలిపైన పేర్కొన్న రోడ్లు ను కూడా త్వరలోనే పూర్తి చేసుకుంటామని గాంధీ గారు తెలియచేసారు.


రహదారి విస్తారణ వలన కలిగే ప్రయోజనాలు

జాతీయ రహదారి ( ఎన్. హెచ్ 65) నుండి అమీన్‌పూర్ వైపు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం సాఫీగా సాగే విధంగా ట్రాఫిక్ రహిత సమాజం హితం రోడ్డు నిర్మాణం.ఈ రోడ్డు వలన ఔటర్ రింగ్ రోడ్డు ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నంబర్ 4 కు సులువుగా చేరుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.భారతదేశంలో జీవవైవిధ్య వారసత్వ ప్రదేశంగా ప్రకటించబడిన మొట్టమొదటి పట్టణ నీటి వనరుగా అమీన్‌పూర్ సరస్సు గుర్తించదగినది, ముఖ్యంగా దాని పక్షులు, ఇది పక్షులను పరిశీలకులు మరియు పరిశోధకులను ఆకర్షిస్తుంది.ఈ సరస్సు జనసాంద్రత కలిగిన ప్రాంతంలో ఉంది, కర్మాగారాలు, గ్రామాలు మరియు అపార్ట్‌మెంట్‌లతో చుట్టుముట్టబడి ఉంది, ఇది పట్టణ జీవవైవిధ్య ప్రదేశానికి ఒక ప్రత్యేక ఉదాహరణగా నిలిచింది.దాని పెరుగుతున్న ప్రజాదరణతో, చుట్టుపక్కల ప్రాంతం అనేక ఎత్తైన నిర్మాణాల ఆవిర్భావంతో సహా వేగవంతమైన అభివృద్ధి చెందుతున్న ప్రాంతం.భవిష్యత్ ట్రాఫిక్‌ను తీర్చడానికి మరియు సజావుగా కనెక్టివిటీని నిర్ధారించడానికి, ఎన్ హెచ్ 65 నుండి అమీన్‌పూర్‌కు ఉన్న ప్రత్యక్ష లింక్‌ను అభివృద్ధి చేయడం చాలా అవసరం అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు శ్రీ లక్ష్మీ, ఈ ఈ నామ్యా డి ఇ హరీష్ బాబు ఎ ఈ శివ కృష్ణ యాదవ్ మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు నాయకులు , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా లోని చేర్యాల, మద్దూరు పోలీస్ స్టేషన్లను గురువారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సందర్శించినారు. మొదట పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు.



మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి సదానందం, చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, కోర్టు మానిటర్ ఎస్ఐ రాజేష్, మరియు ఏఎస్ఐ సదాశివరావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, నరేందర్, నాగిరెడ్డి, జనార్ధన్, పోలీస్ స్టేషన్ల సిబ్బంది, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు!

## - మత్తు పదార్థాల నిర్మూలన లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి

కొడంగల్,అక్షిత ప్రతినిధి:

ప్రతి సంవత్సరం జూన్ మాసంలో 26 వ తేదీన జరుపుకునే అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం కొడంగల్ మండలంలోని నర్సింగ్ కళాశాల విద్యార్థులు కొడంగల్ అంబేద్కర్ కూడలి నుంచి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ వరకి ర్యాలీ తీసి విద్యార్థినీ విద్యార్థులకు, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదనంతర పరిణామాల గురించి సీఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ పట్ల ఆకర్షితులవుతూ శారీరకంగా, అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమంది మానసికంగా మార్పులు జరిగి విచక్షణ కోల్పోయి దొంగతనం,మర్డర్, హత్యాచారం, ఇతరులపై దాడికి దిగటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జైలు పాలు అవుతున్నారు. అటువంటి వ్యక్తులు కుటుంబానికి సమాజానికి అత్యంత ప్రమాదకరం అని అన్నారు. విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండటం అత్యవసరం అని తెలిపారు.అంతేకాకుండా కల్తీ కల్లు గంజాయి వంటి వాడకం సమాజంలో విరివిగా ఉన్న నేపథ్యంలో పిల్లలు తమ చుట్టుపక్కల ఉన్న బంధువులు, స్నేహితులు కుటుంబ సభ్యులలో ఎవరికైనా చెడు అలవాట్లు ఉంటే వాటి వలన ఎదుర్కొని పరిణామాలను వివరిస్తూ వారిని వ్యసనాల నుండి దూరం చేసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి మర ఇతర మాదకద్రవ్యాలైన సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు ఫోన్ చేసి తెలిపాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులతో సీఐ, ఎస్సైలు మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం పోలీసు సిబ్బంది, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com




# భారీ సినిమా నుంచి శ్రీలీల అవుట్

ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా దూసుకుపోతుంది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పిస్తుంది. పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయమైంది శ్రీలీల. తొలి సినిమానే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో చేసింది ఈ చిన్నది. ఆతర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కానీ ఆ తర్వాత శ్రీలీల చేసిన సినిమాలేవీ బాక్సాఫిస్ దగ్గర విజయాన్ని సాధించలేకపోయాయి. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నప్పటికీ ఈ అమ్మడి అనుకున్నంత సక్సెస్ మాత్రం రాలేదు. భగవంత్ కేసరి సినిమా హిట్ అయినప్పటికీ ఆ హిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించినా కూడా ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా నితిన్ తో రాబిన్ హుడ్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తుంది ఈ అమ్మడు. అలాగే అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లెనిన్ అనే సినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది. మొన్నామధ్య ఈ సినిమా నుంచి పోస్టర్ ను కూడా విడుదల చేశారు. అయితే ఇప్పుడు అఖిల్ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని తెలుస్తుంది.





# సుమంత్ సినిమాను మెచ్చుకున్న మహేశ్

మహేష్ బాబు ఎంత పెద్ద స్టార్ హీరోనో అంతే మంచి మనిషి.. సాయంలోనే కాదు తన సినిమాలతో పాటు పక్కవారి సినిమాలను కూడా ఎంతో సపోర్ట్ చేస్తూ ఉంటారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా తన సపోర్ట్ అందిస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబు ఎన్నో సినిమాల టైటిల్స్, టీజర్లు, సాంగ్స్ ను రిలీజ్ చేశారు. అలాగే తాను చూసిన సినిమా ఏదైనా మంచిగా అనిపిస్తే వెంటనే సోషల్ మీడియా వేదికగా ఆ సినిమా టీమ్ కు అభినందనలు తెలుపుతారు మహేష్. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆయన ఓ ఎమోషనల్ డ్రామా పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే కుబేర సినిమా పై ప్రశంసలు కురిపించిన మహేష్ తాజాగా మరో సినిమాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సినిమా ఏ దంటే.. ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న సినిమాల్లో అనగనగ సినిమా ఒకటి. సుమంత్, కాజల్ చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో సుమంత్ తన నటనతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. తండ్రి కొడుకు మధ్య ఉండే ఎమోషనల్ బాండ్ ను చక్కగా చూపించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. తాజాగా మహేష్ బాబు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించాడు.





# టాలీవుడ్‌లో కనిపించని బేబమ్మ

ఉప్పెన సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. బ్యాక్ టూ బ్యాక్ హిట్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ఖాతాలో వేసుకుంది ఈ వయ్యారి. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. వరుసగా హ్యాట్రిక్స్ హిట్స్ అందుకున్న మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, మనమే వంటి సినిమాలు వరుస ప్లాపులు పడ్డాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం జస్ట్ ఫర్ ఛేంజ్ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాతో అక్కడ బేబమ్మకు మంచి క్రేజ్ వచ్చేసింది. ఇక ఇప్పుడు తమిళంలోనూ అవకాశాలు అందుకుంటుంది. కార్తీ సరసన వా వాతియార్ సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ విడుదల కావాల్సి ఉండగా అనుహ్యంగా వాయిదా పడింది. అలాగే తమిళంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న అడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే తమిళంలో చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతోపాటు మలయాళంలోనూ మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా మరో క్రేజ్ ఛాన్స్ కొట్టేసింది. పృథ్వీరాజ్ సుకుమార్ రూపొందిస్తున్న ఖలీఫా చిత్రంలో ఈ అమ్మడు కనిపించే ఛాన్స్ ఉన్నట్లు టాక్. 2022లోనే ఈ మూవీ ప్రకటన వచ్చినప్పటికీ .. పృథ్వీరాజ్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో సినిమా ఆలస్యమయ్యింది. ఇక ఇప్పుడు జూలై నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది.

# పాండ్యతో డేటింగ్‌పై స్పందించిన నటి ఇషా

టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యతో బాలీవుడ్ నటి ఇషా గుప్తా డేటింగ్‌లో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై ఎట్టకేలకు స్పందించింది నటి ఇషా గుప్తా. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇషా గుప్తా మాట్లాడుతూ.. అవును, మేమిద్దరం కొంతకాలం మాట్లాడుకున్నాం. కానీ మేము డేటింగ్ చేశామని నేను అనుకోవడం లేదు. కొన్ని నెలల పాటు మా మధ్య సంభాషణలు జరిగాయి. బహుశా ఇది జరగవచ్చేమో, లేదా జరగకపోవచ్చేమో అన్న దశలో ఉండేవాళ్లం. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయింది. కాబట్టి దాన్ని డేటింగ్ అని చెప్పలేం అని వివరించారు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, మనస్పర్థలు కూడా రాలేదని.. అయితే మేము కలవడం అనేది రాసిపెట్టిలేదని తెలిపారు. మేమిద్దరూ చాలా భిన్నమైన వ్యక్తులమని, అందుకే విషయాలు ముందుకు సాగలేదని ఇషా చెప్పుకోచ్చారు.







# ఆ స్టార్ హీరోయిన్ బూత్రూమ్‌లో నా ఫొటో ఉండేది : సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు వందకోట్ల మార్క్ ను దాటేశాయి. కాగా హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. ఇటీవలే మురగదాస్ తో కలిసి సికిందర్ అనే సినిమా చేశాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఊహించని విధంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. అలాగే కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు సల్మాన్ తన సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. 50 వయసు దాటినా కూడా సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్ గా ఉన్నాడు. అంతే కాదు ఈమధ్య సల్మాన్ ఖాన్ ను చంపేస్తామని ఓ గ్యాంగ్ బెదిరిస్తున్న విషయం తెలిసిందే.. ఇదిలా ఉంటే తాజాగా సల్మాన్ ఖాన్ కపిల్ శర్మ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశాడు. ఈ షోలో సల్మాన్ ఖాన్ ఫోటోలను ఫ్లక్సీల్లో, రోడ్డుపక్కన, సెలూన్ షాప్స్ లో ఎలా వాడుకుంటారో ఫోటోలు వేసి చూపించారు. ఈ ఫోటోలకు స్లామం పడిపడి నవ్వుకున్నాడు. అలాగే ఆయన మాట్లాడుతూ హీరోయిన్ కరీనా కపూర్ బాత్రూమ్‌లో కూడా నా పోస్టర్ ఉందని విన్నాను. నేను ఒకసారి వల్ల ఇంటికి కూడా వెళ్లి చూశా.. అప్పుడు ఆమె వయసు 8 ఏళ్ళు ఉంటాయి. పోస్టర్ పెట్టుకుంది అని చెప్పుకొచ్చాడు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

## రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు ఆగస్టు 14 లోగా పరిష్కరించాలి

### రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ రెవిన్యూ కి సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు . ముందుగా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ భూభారతి దరఖాస్తులను సమీక్షిస్తూ ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారిగా పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులపై సమీక్షించడం జరుగుతుందని, ఆర్డీవోలు ఆయా మండలాల వారిగా సమీక్ష నిర్వహించి వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దరఖాస్తులు ఎక్కువగా ఉన్న మండలాల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, భౌతిక ఫైళ్ళకు సంబంధించిన వాటిని వెంటనే అదనపు కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 45313 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటన్నింటిని ఆగస్టు 14 లోపు పరిష్కరించాలని, ముందుగా ఈ దరఖాస్తులన్నింటిని డేటా ఎంట్రీ పూర్తి చేయాలని చెప్పారు. అర్హత ఉన్న వాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి దరఖాస్తుదారకు నోటీసును జారీచేసి విచారణ నిర్వహించిన అనంతరం వారం రోజుల సమయం ఇచ్చి ఆ తర్వాత పరిష్కరించాలని, వివరాలన్నింటిని ఎప్పటికప్పుడు నోటీస్ బోర్డ్ లో అతికించాలని చెప్పారు. మండలాల వారిగా ఇద్దరు సభ్యులతో ఉన్న కమిటీలను ఇదివరకే ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ కమిటీలను చురుకుగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన 45,313 దరఖాస్తులలో 15000 దరఖాస్తులు మిస్సింగ్ సర్వే నంబర్లకు సంబంధించి ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం తక్షణమే మండలానికి మూడు బృందాలను ఏర్పాటు చేయాలని, తహసిల్దార్, సర్వేయర్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లతో కూడిన ఈ మూడు బృందాలు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేసేలా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆర్డీవోలు అర్హత ఉన్న దరఖాస్తుల వివరాలు మాత్రమే భూభారతిలో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వనమహోత్సవం ,రేషన్ కార్డులు, తదితర అంశాలపై సమీక్షించగా, ప్రతి నెల చౌక ధర దుకాణదారులతో సమావేశాలు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆదేశించారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి, తహసిల్దారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.





## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

### – అడవిదేవులపల్లి ఎస్సై శేఖర్




**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

యువత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన జీవితాలను కోల్పోవద్దని ఎస్సై శేఖర్ అన్నారు.గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తో కలిసి అవగాహన ర్యాలీ ఎస్సై శేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.నేర రహిత సమాజం గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి:**



ఉరివేసుకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కోటమర్తి గ్రామానికి చెందిన సోమయ్య ధర్మారం గ్రామానికి చెందిన యాదమ్మను 23 సంవత్సరాలు క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె జన్మించిన తర్వాత సోమయ్య మద్యానికి బానిసై భార్యను తరచూ వేధిస్తూదేవాడని వేధింపులు భరించలేక యాదమ్మ పిల్లలతో కలిసి ధర్మారం పుట్టింటి కి వెళ్ళింది. నెల క్రితం కుమారుడి వివాహ సంబంధానికి వచ్చిన సోమయ్య కొద్ది రోజులు అక్కడే ఉండి వారితో గొడవపడి తిరిగి వెళ్ళిపోయాడు. మరల బుధవారం సాయంత్రం ధర్మారం గ్రామానికి వచ్చిన సోమయ్య కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి భోజనం చేశారు. గురువారం తెల్లవారుజామున భార్య లేచి చూడగా ఇంట్లో ఉన్న జామ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మకు పాల్పడ్డాడు. భార్య చుట్టుపక్కన ఉన్న వాళ్లను పిలిపించగా కిందికి తీసి చూడగా అప్పటికే మృతి చెందాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అడ్డగూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిది:**

రైతులకు అధిక ధరలకు ఎరువులను, విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని యాదగిరిగుట్ట ఏ డి ఏ శాంతి నిర్మల అన్నారు. మండల కేంద్రం లో ఉప్పుల శాంతి కుమార్, ధనలక్ష్మి దుకాణాలను కంచన పల్లి గ్రామంలో కిసాన్ అగ్రిమాల్ ను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల లైసెన్సులు, రిజిస్టర్లు,బిల్ బుక్కులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి షాపులో స్టాక్, ధరల పట్టికను ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి రైతు విక్రయం పై రైతులకు పూర్తి వివరాలుతో కూడిన బిల్లు ఇవ్వాలని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన, ఎరువులను,విత్తనాలను అధిక ధరకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి ఏఓ శైలజ, యాదగిరిగుట్ట ఏఓ సుధారాణి, అడ్డగూడూరు ఏఓ పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ గా దువ్వల బాలరాజు యాదవ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ నూతన కార్యవర్గ నియామక కార్యక్రమం మరియు వికసిత్ భారత్ లక్ష్యంపై కార్యశాల మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి అయి అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ కార్యశాల ఈ కార్యక్రమం,డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ పాల్గొని మియాపూర్ డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ గా దువ్వల బాలరాజు యాదవ్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలోశేరిలింగంపల్లి జాయింట్ కన్వీనర్ మియాపూర్ మని భూషణ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ స్రవంతి , సీనియర్ నాయకులు మనోహర్, కుమారస్వామి, నారాయణరెడ్డి, ఆకుల మహేష్,మాణిక్యరావు నాగులు శ్రీశైలం పట్టాభిరామ్, చందు గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, నరసింహారాజు,విద్యా పాండే, విజేందర్ సింగ్,రవి గౌడ్,డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కై అల్లాడిన ప్రజలు

### 8 గంటలు అంధకారం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వలన యాద్గార్ పల్లి గ్రామ ప్రజలు 8 గంటలు అంధకారంలో ఉన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామం తడకమళ్ళ రోడ్లో శుభోదయ ఫంక్షన్ హాల్ దగ్గర కుండ ట్రాన్స్ఫారం 11 కెవి వైరు తెగడం వలన రోడ్డు మీద పడి ఉన్నది దానిని గమనించిన ప్రజలు హెల్పర్ కు ఫోన్ చేసినాడు ట్రాన్స్ఫారం నుండి సుమారు 40 ఇండ్లలోకి కరెంటు పోతుంది ఈ విషయాన్ని లైన్మెన్ కు హెల్పర్ కు ఫోన్ చేసి చెప్పగా వారు స్పందించి వెంటనే వచ్చి రోడ్డు మీద పడ్డ వైర్ని పక్కకు జరిపి దానికి కనేక్షన్ ఇచ్చే సమయంలో హెల్పర్ వారి గ్రూపులో 10 నిమిషాలు విద్యుత్ పోతదని పెట్టినారు ఆ తర్వాత ఏఈకి ఏడిఇకి లోకల్ హెల్పర్ ఫోన్ చేసి ఎల్సి అడిగితే ఇప్పుడు ఇచ్చేది లేదు కరెంటు లేకపోతే వాళ్ళు ఏమైనా బ్రతకలేరా సాయంత్రం దాకా ఆగలేరా అని సాయంత్రం నాలుగు గంటల దాకా ఇవ్వననీ చెప్పారనీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. హెల్పర్ దగ్గర నుండి వెంకటేశ్వర్లు సెల్ ఫోను తీసుకొని ఏడిఇతో మాట్లాడితే ఆలోచిస్తా కరెంట్ ఇప్పిస్తానని చెప్పినారన్నారు. హెల్పర్ గంట సేపు వెయిటింగ్ చేసి అక్కడి నుంచి వెళ్ళిపోయి సాయంత్రం వస్తానని చెప్పి వెళ్లిపోయినాడు. సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలు కావస్తున్నా ఇప్పటివరకు ట్రాన్స్ఫారం దగ్గరికి ఎవరు కూడా రాలేదు ఆ వైరు తెగి రోడ్డు మీద పడి ఉన్నదన్నారు. ట్రాన్స్ఫారం మీద 40 మీటర్ల కనేక్షన్ ఉన్నా కూడా ఏఈ గాని ఏడీఇ గాని స్పందించకపోవడం పేద ప్రజల పట్ల నిర్లక్ష్యంగా కొట్టొస్తుందన్నారు గతంలో ఏ చిన్న సమస్య వచ్చినా కూడా ఎల్సి ఇచ్చి వెంటనే స్పందించి ప్రజలకు సహాయ సహకారాలు చేసే వారన్నారు. ఇవాళ కరెంట్ అధికారులకు ప్రజలకంటే మిల్లర్ల మీద మక్కువ జూపుతూ పేద ప్రజలను విస్మరిస్తున్నారన్నారు ఇప్పటికైనా కరెంటు అధికారులు స్పందించి పేద ప్రజలు కు ఎలాంటి ఆపద వచ్చినా యుద్ధ ప్రాతిపదిక పైన పని చేసి పెట్టాలన్నారు. మిల్లర్లకు ఒక గంట పోతేనే విద్యుత్ అధికారులు స్పందించి ఎక్కడ పోయినదన్న విషయాన్ని తెలుసుకొని కరెంటును వారికి అందుబాటులోకి తెస్తారని అదే పేద ప్రజలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు కరెంటు గురించి పై అధికారులకు చెప్పినా ఇప్పటివరకు స్పందన లేకపోవడం చాలా విచారకరమన్నారు. ఆయన వెంట గోలి అంజి, కొండ సంజీవ్, సాయిలు ఉన్నారు.

## ట్రాక్టర్ వదిలి వెళ్ళిన డ్రైవర్

## అక్రమ ఇసుక లోడుతో ట్రాక్టర్

**మిర్యాలగూడ, జూన్ 26 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామ శివారు నుండి అక్రమముగా ఇసుకను తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు గురువారం ఆలగడప గ్రామ శివారులో పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ఒక ట్రాక్టర్ లో ఇసుక నింపుకొని వస్తూ పోలీసులను చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ను వదిలి పారిపోయారు. ట్రాక్టర్ నెం. టీఎస్ 23 టి 9820 గా ట్రాక్టర్ డ్రైవరు పట్టేటి పవన్, యాజమాని పేరు పాతకోటి వెంకన్న ఇద్దరిది ఆలగడప అని తెలిసినదని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్, యాజమానిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## చిరుమర్తిలో దొంగల స్వైర విహారం

### మూడు మేకలు అపహరణ, కిరాణా దుకాణాలలో చోరీలు

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**



మండలంలోని చిరుమర్తి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ప్రాంతంలో గుర్తు తెలియని దొంగలు, స్వైర విహారం చేశారు. అర్ధరాత్రి ఊరిమీద పడి గ్రామానికి చెందిన మేకల కాపరి సోము సోమయ్య- పున్నమ్మ దంపతులు నిద్రిస్తున్న సమయంలో ఇంటిలోకి వచ్చి మూడు మేకలను అపహారించారు. మేకల అలికిడి శబ్దం విన్న సోమయ్య నిద్రలోనుంచి మేలుకొని లేచి చూడగా మూడు మేకలు కనిపించకపోవడంతో చుట్టుపక్కల ఇళ్లలో నిద్రిస్తున్న ఇరుగుపొరుగు వారిని లేపి మేకల జాడ కోసం వెతికి తెలియక పోవడంతో బోరున విలపించాడు. అపహారణకు గురైన మూడు విలువ సుమారు 50.వేల రూపాయలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామంలో ఇటీవల కాలంలో కిరాణాదుకాణాలు, చిరు వ్యాపారుల దుకాణాలలో దొంగలు పడి వరుస దొంగతనాలు చేయడం ఎక్కువ కావడంతో గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైన పోలీస్ అధికారులు స్పందించి తక్షణమే పోలీసు భద్రత చర్యలు తీసుకోని గస్తీ ఏర్పాటు చేసి దొంగతనాలు జరుగకుండా అవసరమైన భద్రత ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లు మార్పు

### ఇందిర క్యాంటీన్లుగా మారుస్తూ నిర్ణయం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఇందిర క్యాంటీన్లుగా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలో కేవలం రూ.5 కే భోజనం పెడుతూ పేదల కడుపు నింపుతున్న అన్నపూర్ణ భోజన కేంద్రాల పేరు మార్చేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అన్నపూర్ణ కేంద్రాలకు ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.భోజన కేంద్రాలలో ఇప్పటి వరకు మధ్యాహ్న భోజనం మాత్రమే పెడుతున్నారు. ఇక నుంచి ఇందిరా క్యాంటీన్లలో 5 రూపాయల భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ (టిఫిన్) అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే విధంగా భోజన కేంద్రాలకు పర్మనెంట్ ప్లేస్, నిర్మాణాల పునరుద్ధరణ కు కమిటీ ఆమోదం తెలిపింది. ఇక నగరంలో ఉన్న టాయిలెట్లను పే అండ్ యూజ్ పద్ధతిలో నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. అలాగే హైదరాబాద్ ను బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సిటీలోని జంక్షన్స్ దగ్గ ఉన్న బెగ్గర్స్ ను గుర్తించి షెల్టర్ హోమ్స్ కు తరలిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. యాచకుల నుంచి వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు . నగరంలో పబ్లిక్ ను యాచకులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పౌరసంఘం అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (యుసిడి) విభాగం గత రెండు మూడు రోజులుగా ఈ ఆపరేషన్ను ముమ్మరం చేసింది. ప్రధాన జంక్షన్లు, దేవాలయాలు, మసీదులు, జన సమూహ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, వైద్య పరీక్షలు చేసి జిహెచ్ఎంసి షెల్టర్ హోమ్లకు తరలిస్తున్నారు. గత వారం రోజుల్లో 221 మంది బెగ్గర్స్ ను గుర్తించారు జీహెచ్ఎంసీ అధికారులు.. వీరిలో 173 మంది పురుషులు, 37 మంది మహిళలు, 11 మంది పిల్లలు ఉన్నారు. 19 మందిని షెల్టర్ హోమ్స్ కు తరలించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 27 జూన్ 2025 | పేజీలు : 8


## డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత



వార్త 8లో

# భవిష్యత్తు బాగుకు డ్రగ్స్ జోలికెళ్లొద్దు

## విద్యార్థులకు కోమటిరెడ్డి హితవు




వార్త 2లో

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత



వార్త 8లో

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం...



వార్త 8లో

## నిరంతర శ్రమతోనే విజయం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో

## భవిత కేంద్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాలి

### కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రతీక్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆధునికరిం చిన భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం అయన నల్గొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆధునికరించిన భవిత కేంద్రాన్ని ప్రారంభించారు.



వార్త 2లో

## నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు



వార్త 8లో

# భవిష్యత్తు బాగుకు డ్రగ్స్ జోలికెల్లొద్దు

## విద్యార్థులకు కోమటిరెడ్డి హితవు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ క్లాక్ టవర్ చేరుకున్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని ,ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు.త్వరలోనే సిఎంతో దీనిని ప్రారంభిస్తామని, డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని, విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని,20 ఏండ్ల వరకు చదువు,స్పోర్ట్స్,యోగ పై దృష్టిపెట్టాలని,కోరారు. విద్యార్థులు,యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలని, ప్రకాశం బజార్ లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని, డిజిటల్ తరగతులతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులకు ఎం కావాలన్న ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ,మంత్రిగా సహకారం అందిస్తామన్నారు. డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా ఉండాలని,హైద్రాబాద్ లో డ్రగ్స్ పై కఠిన చర్యలుతీసుకొంటున్నామని,ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు.,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే




బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని,డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని ,డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు. నల్గొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దని కోరారు. మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డి డబ్ల్యుఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డి ఈ ఓ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి,ఎస్ పిలు కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

# భవిత కేంద్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాలి

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రతీక్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆధునికరించిన భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం అయన నల్గొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆధునికరించిన భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. భవిత కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆట వస్తువులు, ప్రత్యేక పరికరాలు, సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులతో మంత్రి మాట్లాడుతూ ఇంకా ఏవైనా సౌకర్యాలు అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇదివరకే ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఇంకా ఎలాంటి సౌకర్యాలు కావాలో తెలియజేయాలని కోరగా, స్పీచ్ థెరపీ ఏర్పాటు చేయాలని, వారానికి రెండుసార్లు విద్యార్థులకు స్పీచ్ తెరఫీ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలుపగా, అందుకు మంత్రి అంగీకరించారు. కాగా భవిత కేంద్రం ఆధునికీకరణ, యాక్టివిటీ రూమ్, ఇతర మౌలిక వసతుల పనులకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇదివరకే 10 లక్షలు మంజూరు చేయగా, జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా మరో ఏడు లక్షల రూపాయలను భవిత కేంద్రంపై వెచ్చించడం జరిగింది. భవిత కేంద్రంలో సౌకర్యాలు లోటు లేకుండా చూసుకోవాలని, ప్రత్యేకించి ఏసి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి భోజనం పెడుతున్నారని అడగగా, పౌష్టికాహారంతోపాటు, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామని సెంటర్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా



మంత్రి పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్చంద్ర పవర్,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఈఓ బిక్షపతి, ఎంఈఓ అరుంధతి, ఇతర అధికారులు , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మయ్య ,గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# నిరంతర శ్రమతోనే విజయం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఐఏఎస్ మరియు ఉపకులపతి ఆచార్య కాజా అల్తా హుస్సేన్లు ప్రారంభించారు. సామాజిక బాధ్యతగా చేపట్టిన కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం వేదికగా డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు సంవత్సరాల ఒప్పంద పత్రాలను రిజిస్టర్ ఆచార్య అలువాల రవి వ్యవస్థాపక చైర్మన్ కృష్ణ ప్రదీప్ లు పరస్పరం పంచుకున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో నైపుణ్య అభివృద్ధి, మెంటరింగ్ ద్వారా సివిల్స్ పై అవగాహన, ప్రధాన ఉద్దేశాలుగా చరిత్ర నైతిక విలువలు పాలిటి భారతీయ సమాజం పరిపాలన ఆర్థిక వ్యవస్థ మూర్తిమత్వ%శీ%, మరియు అంతర్జాతీయ సంబంధాలు వంటి మొత్తం 12 అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ విద్యార్థులు చంచల స్వభావాన్ని వీడి స్పష్టమైన అవగాహనతో సమయపాలన నిరంతర పరిశ్రమతో విజయాలు అందుకోవాలని సూచించారు. అవాంతరాలను అధిగమిస్తూ నిర్మాణాత్మక ఆలోచన విధానాన్ని అలవర్చుకొని విజయ పాదములో ముందుకు సాగాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యత, మానవీయ సమాజ నిర్మాణ లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమ ఐక్యక అంశాలను గుర్తించి వాటిలో నిష్ణాతులుగా తయారైతే విజయం సొంతమని తెలిపారు. యూపీఎస్సీ సాధనలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహనం, కరుణ, స్వీయ క్రమశిక్షణ వంటి సుగుణాలను అలవర్చుకొని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి యాజమాన్యం ఎప్పుడు సిద్ధమని విద్యార్థులు అధ్యయనంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం



సంస్థ చైర్మన్ కృష్ణ ప్రదీప్, చీఫ్ మెంటర్ భవాని శంకరులు శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను విద్యార్థులకు వివరించారు. స్థిరత్వం , కరుణ సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి అంశాన్ని పలు కోణాల్లో పరిశీలించే నైపుణ్యం శక్తి సామర్థ్యాలు అలవర్చుకున్నప్పుడే యూపీఎస్సీ సాధన సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి, స్టూడెంట్ వెల్ఫేర్ మరియు ఇండస్ట్రీ కనెక్ట్ డైరెక్టర్ డా సురేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, కె అరుణప్రియ, డా ప్రేమ్సాగర్, డా మద్దిలేటి, డా లక్ష్మీ ప్రభ, డా అనితా కుమారి, డా ఇందిరా, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెంను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## -రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి

## -విద్య ద్వారానే మన పేదరికం దూరం అవుతుంది



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆదర్శంగా రఘునాథపాలెం మండలాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి గురువారం నాడు రఘునాథపాలెం మండలం పుతాని తండాలో ఎస్టీఎస్డిఎఫ్ నిధులు 20 లక్షలతో సూర్య తండాలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం వరకు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుత్ పోల్స్ వేయాలని అన్నారు. జీపీ భవనానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని స్టోర్ రూమ్ తొలగించి సమావేశ మందిరం గది విస్తీర్ణం పెంచాలని మంత్రి సూచించారు. జీపీ భవనంలో ఒక రూం ప్రత్యేకంగా రీడింగ్ రూం క్రింద కేటాయించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని తండాలలో పూర్తి స్థాయిలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని పొలాలకు వెళ్లేందుకు కనీసం మట్టి రోడ్లు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలని అంతర్ పంటల క్రింద కూరగాయలను సాగు చేయవచ్చని అన్నారు. రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యా సంస్థ సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అవసరమైతే గిరిజనులకు మరో పాఠశాల తీసుకొని వచ్చి పిల్లలందరు చదువుకునేలా చూస్తామని అన్నారు. మన కుటుంబంలో ఒక వ్యక్తి బాగా చదువుకొని బాగుపడితే మనం పేదరికం నుంచి బయటకు వస్తామని మంత్రి తెలిపారు. పిల్లలకు అవసరమైన విద్యా అవకాశాలను స్థానికంగా అందుబాటులో తీసుకుని వస్తున్నామని అన్నారు. మంచుకొండలో రైతు బజార్ ఏర్పాటు చేశామని కూరగాయలు చెడిపోకుండా ఉండేందుకు అవసరమైతే ఏసి వాహనాలు సబ్సిడీపై అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. పెండింగ్ పనులను ఒక్కొక్కటిగా చేస్తున్నామని అన్నారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మన గ్రామానికి రూపం గ్రామ పంచాయతీ భవనం అని దీనిని పూర్తి చేసుకున్న గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనం పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఇక్కడ ఒక గదిని గ్రంథాలయం లాగా ఏర్పాటు చేసుకోవాలని అవసరమైన పుస్తకాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వానాకాలం వచ్చిన నేపథ్యంలో విష జ్వరాలు సీజనల్ వ్యాధులు వ్యాప్తి జరగకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పుతానితండా గ్రామంలో 9 మంది సూర్య తండా గ్రామంలో 10 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు జెడ్పీ సీఈఓ దీక్షా రైనా డిపిఓ ఆశాలత ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత ఎంపిడివో అశోక్ కుమార్ ప్రజా ప్రతినిధులు వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

## జాతీయ అధ్యక్షుడు

## డా, జేరిపోతుల పరశురామ్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ దేశవ్యాప్త లక్ష పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ఈనెల 23న ఉస్మానియా యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై గురువారం సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రం డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. దళిత బహుజన సంఘాల నాయకులు స్వాగతం పలికినారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఈ సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ1921లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డా బిఆర్ అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిస్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్



కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి,1935 ఏప్రిల్ 1 రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ఏర్పడ్డది అంటే నాడు అంబేద్కర్ లేకుంటే నేడు అర్బీఐ లేదుఅని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 500 మంది తో పోస్ట్ కార్డ్స్ పోస్ట్ భాక్స్ లో వెయ్యడం జరిగింది. జాతీయ జండ రూపాకల్పన కమిటీ ఏర్పడ్డరోజు జాతీయ జండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి లక్ష మంది తో పోస్ట్ కార్డ్ ఉద్యమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జిల్లా కన్వీనర్ మేడిపల్లి చందు, చేర్యాల మాజీ మున్సిపల్ సభ్యులు



మంగోలు చంటి, మాజీ సర్పంచ్ వల్లూరి శ్రీనివాస్, మాల మాహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, యంఆర్పి యస్ సనువాల ప్రసాద్, టియంఆర్పి యస్ అధ్యక్షులు భూమిగారి రాజేందర్, మాల మహానాడు మండల నాయకులు కమలాపురం కిష్టయ్య,పాకనాటి భాస్కర్, శ్రీరామ్ వెంకటేష్ మద్దూరు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ రెవిన్యూ కార్యాలయంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ

## పెండింగ్ సర్టిఫికెట్లను తక్షణమే జారీ చేయాలన్న ఆదేశాలు

## ప్రభుత్వ భూములపై విస్తృత సమీక్ష

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

కుత్బుల్లాపూర్ మండల రెవిన్యూ కార్యాలయంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని, వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసిన ఫైళ్ళను వెంటనే పరిశీలించి, సకాలంలో జారీ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. తన పర్యటన సందర్భంగా, మండల తహశీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న కుల, ఆదాయం, స్థానికత తదితర సర్టిఫికెట్ల దరఖాస్తులు, సంబంధిత రిజిస్టర్లు, రెవెన్యూ రికార్డులను అడిగించి పరిశీలించిన అదనపు కలెక్టర్, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాలి. ప్రజలకు అనవసరమైన ఆలస్యం కలగకుండా, సమయానికి పని పూర్తి



చేయాలి అని పేర్కొన్నారు. సర్టిఫికెట్ల విడుదలలో ఎలాంటి విఫలతలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిపాలనా ఫైళ్ళను పెండింగ్‌లో ఉంచకూడదని ఆయన ఆదేశించారు.

### సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూముల పరిశీలన

తన పర్యటనలో భాగంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మల్కాజ్‌గిరి ఆర్డిఓ శ్యామ్ ప్రకాష్ తో కలిసి గాజులరామారం పరిధిలోని సర్వే నెం : 307, 301, 342 గల ప్రభుత్వ భూములను పరిశీలించారు. భూమి పటం , హద్దులు, భూమి స్థితిగతులపై సమగ్ర సమాచారం తీసుకున్న కలెక్టర్, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. భూముల రక్షణకు రెవెన్యూ సిబ్బంది నిబద్ధంగా పనిచేయాలి అని సూచించారు. ఈ తనిఖీల్లో మల్కాజ్‌గిరి ఆర్.డి.ఓ శ్యామ్ ప్రకాష్, ఇంచార్జీ తహశీల్దార్ స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కలీం, విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.



# జల్సాలకు అలవాటుపడి వరుస దొంగతనాలు..





## ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

జల్సాలకు అలవాటుపడి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పతిధిలో చోటు చేసుకుంది,దుండిగల్ పోలీస్ స్టేషన్ లో మేడ్చెల్ ఏసీపీ సిహెచ్ శంకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు, ఆయన తెలిపిన వివరాల ప్రకారం దేవేందర్ నగర్, జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ఎస్ కె ఫైజల్(సోను),అబ్దుల్లాహ్(అబ్బు)సతీష్ ముగ్గురు స్నేహితులు,జల్సాలకు అలవాటు పడ్డ వీరు షాపింగ్ కాంప్లెక్స్,హెూటల్స్,బస్టాప్ వద్ద పార్క్ చేసిన ద్విచక్రవాహనాలను టార్గెట్ చేసి దొంతనాలకు పాల్పడే వారన్నారు,అవారాగా తిరిగే వీరు వచ్చిన సొమ్మును సమానంగా పంచుకొని జల్సాలకు కర్చుచేసేవారన్నారు, ఈ నెల్ 26న మధ్యాన్నం ఒంటి గంట ప్రాంతంలో బహదూర్ పల్లి చౌరస్తా దగ్గర బైక్ తనిఖీలలో. తచ్చాడు తుండడంతో గమనించిన క్రైమ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని విచారంచగా చేసిన నేరాలను ఒప్పుకున్నట్లు తెలిపాడు గాగిల్లపూర్ దగ్గర ఓపెన్ ప్లేస్ లో పార్క్ చేసిన మూడు ద్విచక్రవాహనాలను, బాలానగర్ లోని డిమార్ట్ దగ్గర పార్క్ చేసిన రెండు ద్విచక్రవాహనాలు, సూరారంలోని అరోరా ఫార్మా దగ్గర పార్క్ చేసిన రెండు ద్విచక్రవాహనాలు,మరో రెండు ద్విచక్రవాహనాలను గొంగిలించినట్లు విచారణలో తేలిందన్నారు,ఏక కాలంలో తొమ్మిది ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపాడు,నలుగురు దొంతనానికి పాల్పడగా అందులో ఒక మైనర్ ఉన్నట్లు తెలిపాడు,ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని మైనర్ ను జువైనల్ హెూం కి తరలించినట్లు తెలిపాడు,వాహనదారులు పార్కు చేసిన అనంతరం తాళం వేసి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాడు, దుండిగల్ సిఐ పి.సతీష్ ని,సూరారం సిఐ భరత్ కుమార్ ని,క్రైమ్ ఇన్స్పెక్టర్ బి.సతీష్ ను సిబ్బందిని అభినందించాడు..

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

## నాణ్యత కొరవడితే చర్యలు

### గండీడ్ మండలం సల్కార్ పేటలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,జడ్.పి.హైస్కూల్,పూర్వ ప్రాథమిక పాఠశాల(అంగన్ వాడి ) ల తనిఖీ

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం గండీడ్ మండలం సల్కార్ పేట గ్రామంలో పర్యటించి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, జడ్.పి.ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల లో 1,2,3 వ తరగతి గదులలో విద్యార్థుల బోధన పరిశీలించారు. 3 వ తరగతి లో గణిత కూడికలు గురించి బోధన చేస్తుండగా విద్యార్థుల వద్దకు వెళ్లి గణిత కూడికలు పరిశీలించారు ఒకటవ తరగతికి వెళ్ళి ఇంగ్లీష్ లో %ూ, దీ, జ ,ఙ% ఇంగ్లీష్ అక్షర మాల చదివించారు.ఇంగ్లీష్,తెలుగు అక్షరమాల ,గణిత ప్రాథమిక భావనలు, రోజూ కొత్త పదాలు నేర్పించాలని, బాగా చదివించాలని, వెనుకబడిన విద్యార్తులపై బాగా శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు సక్రమంగా హాజరు కాని విద్యార్థులను రెగ్యులర్ గా హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. ఎటువంటి ఫిర్యాదులు రానివ్వద్దని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు అంగన్వాడీని తనిఖీ చేశారు. అంగన్వాడీలోని మధ్యాహ్నం భోజనం చేస్తున్న పిల్లలు ఆహారాన్ని పరిశీలించింది ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేసింది పప్పు చారు లాగా పలుచగా ఈరోజు గుడ్డు పెట్టారా ఎందుకు పెట్టలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు .పిల్లలకు,గర్భిణీ ,బాలింతలకు పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అంద చేయాలని,వారి పర్యవేక్షణ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తర్వాత జడ్.పి. ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ రుచి చూసి పరిశీలించారు. వెజిటేబుల్ కర్రీ పలుచగా నీళ్ళ లాగా ఉండడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని అన్నారు. తర్వాత స్టోర్ రూమ్ లో బియ్యం,ఆహార పదార్థాలు పరిశీలించారు.కార్యక్రమంలో తహశీల్దార్ బి.మల్లికార్జున రావు తదితరులు ఉన్నారు.



# మత్తు పదార్థాల రహిత సమాజం నిర్మిద్దాం

## -తొగుట సిఐ షేక్ లతీఫ్.

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంకల్పంలో మనమందరం భాగస్వాములవుదామని తొగుట సిఐ షేక్ లతీఫ్ అన్నారు.గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. జూన్ 26 న అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదనంతర పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ పట్ల ఆకర్షితులవుతూ శారీరకంగా అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమందిలో మానసికంగా మార్పులు జరిగి విచక్షణ కోల్పోయి దొంగతనం, హత్యలు, హత్యాచారం, ఇతరులపై దాడికి దిగటం వంటి చట్ట



వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జైలు పాలు అవుతున్నారు.అటువంటి వ్యక్తులు కుటుంబానికి సమాజానికి అత్యంత ప్రమాదకరం. కావున రాబోవు తరం చెడు వ్యసనాల బారినపడి సమాజ విగ్రహాలుగా కాకూడదంటే విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. అంతేకాకుండా కల్తీ కళ్ళు, గంజాయి వంటి వాడకం సమాజంలో విరివిగా ఉన్న నేపథ్యంలో పిల్లలు తమ చుట్టుపక్కల ఉన్న బంధువులు, స్నేహితులు కుటుంబ సభ్యులలో ఎవరికైనా ఇలాంటి చెడు అలవాట్లు ఉంటే, వాటి వలన ఎదుర్కొని పరిణామాలను తెలుపాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి,ఇతర మాదకద్రవ్యాలైన సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 100 కు ఫోన్ చేసి తెలిపాలని సమాచారం



ఇవ్వాలన్నారు. ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు.మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కేజీబీవీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డిఎంఈ బృందం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా. నరేందర్ కుమార్ డా. ఇందిరా గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బృందం మెడికల్ కళాశాలను సంధర్శించి అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారు. ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజలనుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సంధర్శించి కాలేజ్ లో అన్ని వసతులు సౌకర్యాలు సిబ్బంది నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమీటి ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను అంతర్గత సమావేశం ద్వారా సమిక్షిస్తారు. ఈరోజు డిఎంఈ రాష్ట్ర బృందం ఖమ్మం మెడికల్ కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది అందులోని రూం ఫర్నీచర్ మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది తగినంత సిబ్బంది వున్నారా వాటర్ ఎలెక్ట్రీసిటీ సానిటేషన్ విషయాలు అన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ నుండి మరియు ఇతర కళాశాల సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అన్ని వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతాయుతమైన అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్ )డా. శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించగా స్టేట్ మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరించారు. మరిన్ని సదుపాయల కోసం విస్తృతంగా చర్చించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ ఖమ్మం మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన తదితరులు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో వున్నారు.

# సిఐ మహేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇబ్రహీంపట్నం మండల బిజెపి శ్రేణులు



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో బదిలీపై విచ్చేసిన సి ఐ మహేందర్ రెడ్డిని ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దండే శ్రీశైలం, రమణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నిట్టు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, బాల శివుడు, బాబిట్ రెడ్డి, బాలరాజ్, రమేష్, శ్రీనివాస్, మహేందర్, రాజు, రవి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో జాబ్ మేళా

## -జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

## -అపోలో ఫార్మసీ లో 100, భారత్ హ్యుందాయ్ లో 10 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీ భారత్ హ్యుందాయ్ లో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (జూన్ 27) శుక్రవారం న ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్ మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ఖమ్మంలో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్ ట్రైనీ ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పిసిఐ) అర్హత గలవారు ఫార్మసీ అసిస్టెంట్ రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులకు పదవ తరగతి అర్హత గల యువతీ యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 11 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. భారత్ హ్యుందాయ్ ఖమ్మంలో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ అండ్ ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్ ఉద్యోగాల ఖాళీలకు ఏదైనా డిగ్రీ అర్హత గల యువతీ యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 10 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం దాదాపు 110 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు 18-35 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టీబి నిర్మూలన భారత్

## పిహెచ్ సి హెచ్ఈఓ స్వామి.

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం పాలమాకుల లో వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అవగాహన ద్వారానే టిబి వ్యాధిని నివారించవచ్చని రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఇ ఓ స్వామి అన్నారు. గురువారం నంగునూరు మండలం పాలమాకుల



గ్రామంలో టీబీ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రెండు వారాల మించి దగ్గు ఉన్నట్లయితే టీబి పరీక్షలు చేయించుకోవాలని మధుమేహం, హైపర్ టెన్షన్ పేషెంట్లకు ప్రభుత్వమే ఉచితంగా మందులు సరఫరా చేస్తుందని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే వెంటనే స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి బిపి షుగర్ పరీక్షలు చేశారు. అనుమానిత కేసులను గుర్తించి వారికి ఎక్స్ రే, తెమడా పరీక్షల కోసం 102 వాహనంలో సిద్దిపేట జిజిహెచ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ శ్రీనివాస్, టీబి యూనిట్ సూపర్వైజర్ రాజు, హెల్త్ అసిస్టెంట్లు మహేందర్, లింగం గౌడ్, ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్లు మన్నెమ్మ ,బాల్ లక్ష్మి, కవిత, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలకు యువకులు దూరంగా ఉండాలి

## మాడ్గులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య




**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి**

మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని మాడ్గులపల్లి ఎస్ఐ ఎస్ఐ ఎస్. కృష్ణయ్య అన్నారు. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, నవోదయ పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో విద్యార్థులు యువకులు డ్రగ్స్ కుబానిసలుగామారు తున్నారన్నారన్నారు. విద్యార్థులు యువకుల బంగారు భవిష్యత్తును, నిర్ణయించేది 20 ఏళ్ల వయసు అని చదువుతోపాటు యోగ క్రీడాలపై విద్యార్థులు దృష్టిపెట్టి మాదకద్రావ్యలకు దూరంగా ఉండాలని అయన కోరారు. అంతేకాకుండా విద్యార్థులు,యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే సెల్ ఫోన్ లను వాడాలని,చదువుపైనే దృష్టి పెట్టాలని సూచించారు. విద్యా ర్థులు కష్టమైన ఇష్టపడి చదివి పోటీ పరీక్షలు రాణించి ఉద్యోగఅవకాశలు పొందాలన్నారు. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు యువకుల తో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎండి జాఫర్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల ఆత్మగౌరవ సభ ను జయప్రదం చేద్దాం

**-ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్.**

- యాదవులకు మంత్రివర్గంలో వెంటనే స్థానం కల్పించాలి.
- యాదవుల జన దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలి.
- రెండో దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలి.
- యాదవ కార్పొరేషన్ కు 10వేల కోట్ల రూపాయలు కేటాయించాలి.



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలో ఎంతో గొప్ప చరిత్ర, సంస్కృతి కలిగివున్న యాదవులకు మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం అత్యంత దుర్మార్గమని ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల పాలన, కుటుంబ పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు ముఖ్యంగా యాదవులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలలో యాదవులకు మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా అనేక అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవులతోపాటు గతంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మంత్రివర్గంలో చోటు కల్పించాలని శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. మరోవైపు ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర జరగబోయే యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు, సంఘాలకు అతీతంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 53% ఓట్లేసి అండగా నిలబడిన యాదవులకు కాంగ్రెస్ పార్టీ సరియైన ప్రాతినిధ్యం కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసి యాదవులకు మంత్రి పదవితో పాటు నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల్లోనూ సముచిత ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు నమ్మి ఓట్లేసిన యాదవులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆరోపించారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి లబ్ధిదారుల ఖాతాల్లో రెండు లక్షల రూపాయలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయంగా తమకు రావలసిన వాటా ఇవ్వకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యాదవులు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా యాదవుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని కోరారు ఈనెల 30న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ దగ్గర తలపెట్టిన యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు సంఘాలకు అతీతంగా దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ముస్లిం మైనార్టీలకు రాజకీయం రిజర్వేషన్ కల్పించాలి

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీలకు, ఎస్టీలకు కల్పించిన రిజర్వేషన్లు మాదిరిగా ముస్లిం మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఎస్ ఎమ్. గౌసన్ ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో రాజకీయంగా సాముచిత ప్రాధాన్యత ఉంటుంది. రిజర్వేషన్ లేకపోవడంతో రాజకీయంగా ప్రాధాన్యత దక్కడం లేదు రిజర్వేషన్ ఇస్తే ముస్లిం మైనార్టీ నాయకులకు క్యాండిడేట్ తప్పకుండా ఒకరు నియమితులు అయితారు. మైనార్టీలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఆదివాసి గిరిజనులకు గుర్తింపు

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే ఆదివాసి గిరిజనులకు గుర్తింపు లభించిందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ రామచంద్రనాయక్తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ పుణ్యాది కార్యకర్త సమ్మేళన్ యూనిటెడ్ నల్లగొండ జిల్లా సూర్యాపేట. ఆదివాసి గిరిజన ట్రైకార్ ట్రైబల్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు సూర్యాపేట ఆర్బి. వి .ఆర్ .ఆర్ హాస్టల్ లో జూన్ 24 ,25 ,26 మూడు రోజుల జరిగిన గిరిజన ఆదివాసిల శిక్షణా తరగతులు ముగిశాయి ఈ కార్యక్రమానికి, ఈ కార్యక్రమంలో, కోదాడ శాసనసభ్యులు పద్మావతి ఉత్తం రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేనా రెడ్డి, అల్ ఇండియా ఆదివాసి కన్వీనర్




శ్రీ రాహుల్ బాల్ శాసనసభ్యులు బి. లక్ష్మా రెడ్డి (ఎల్ ఆర్ ) , జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల గిరిజన ఆదివాసి నాయకులు ధరావతు జుమ్మిలాల్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి, మాజీ ఎంపిటిసి , సంత్ సేవాలాల్ మహారాజ్ కమిటీ మండల అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మండల నాయకులు ధరావతు రామోజీ నాయక్, రాజ నాయక్ తండ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా బిచ్చు నాయక్, తుంగతుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లకావత్తు నరసింహ నాయక్ గిరిజన ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం డ్రగ్ వ్యతిరేక కమిటీ నేతృత్వంలో అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని







గురువారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాదకద్రవ్యాల వినియోగంపై,వాటి దుష్ప్రభావపరిణామాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు .ముఖ్యంగా క్విజ్, కవితల పోటీ, పోస్టర్ మేకింగ్, స్లోగన్ కాంపిటీషన్, షార్ట్ ఫిలిం, స్ట్రీట్ ప్లే మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ బహూకరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలు జరిపినట్లైతే ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వివరించారు. విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు.చివరగా మాదకద్రవ్యాలు వినియోగించబోము అంటూ విద్యార్థులచే డాక్టర్ డి.వి. రావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఈ.శంకర్, టి. కృష్ణ, డాక్టర్ మాధవి, రాకేష్ భవాని, డిఎస్ఎస్ఆర్ కృష్ణ, రమేష్,డాక్టర్ రచన, డాక్టర్ నీలిమ, కరుణ, డాక్టర్ వీరారెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

## .మండలం విద్యాధికారి కాటయ్య ఇంజమూరి, మరియు మండలం పోలీస్ సిబ్బంది.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

యాంటీ డ్రగ్ డే సందర్భంగా మాదకద్రవ్యాలు వాడకం గురించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం గురించి గురువారం పాలకవీడు మండలంలో, జిల్లా పదార్థాల వాడకంపై అవి ఆరోగ్యం పై చూపించే దుష్ప్రభావాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండటం తప్పనిసరి అయిన విషయంగా పేర్కొన్నారు. అంతేకాకుండా వాటి వాడకం వల్ల శరీరంలో ఉన్న అవయవ వ్యవస్థల పనితీరు క్షీణించి,చివరకు మరణం సంభవించే విధంగా తయారవుతారని, దాని మూలంగా విద్యార్థులు తమ యొక్క అమూల్యమైన జీవితాన్ని, కెరీర్ ని కోల్పోతారని పేర్కొన్నారు. దేశానికి మంచి పౌరులను అందించే పాఠశాలలో మత్తు పదార్థాలు,మరియు మాదకద్రవ్యాలు అంతర్జాలం ప్రభావాలను, ప్రతి విద్యార్థి తప్పక తెలుసుకోవాలన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అన్న పండిత నెహ్రూ గారి ఆశలు,ఆశయాలను,స్వాతంత్ర సమరయోధుల



పరిషత్ ఉన్నత పాఠశాల పాలకవీడు విద్యార్థులు,మరియు ఉపాధ్యాయ బృందం, మండల పోలీస్ సిబ్బందితో కలిసి యాంటీ డ్రగ్ డే సందర్భంగా మాదకద్రవ్యాలు వాడకం గురించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకుఅవగాహన కార్యక్రమం కల్పించి, అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాలకీడు మండలం విద్యాధికారి కాటయ్య ఇంజమూరి మాట్లాడుతూ..ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలంటే మత్తు పదార్థాలకు,డ్రగ్స్ లాంటి విష పదార్థాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవశ్యం అన్నారు. మత్తు పదార్థాలు మద్యపానం, డ్రగ్స్,గంజాయి వంటి ఆకాంక్షలను నెరవేర్చాలంటే భారతదేశం మంచి పౌరులను కలిగి ఉండాలని,ప్రపంచంలో అత్యంత ఎక్కువ శాతం యువత కలిగిన దేశంగా భారతదేశం ఉందని,ఈ యువశక్తిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే ప్రపంచంలో భారత దేశమే మొదటి స్థానాన్ని పొందుతుందని పేర్కొన్నారు. బాలబాలికలంతా చక్కగా చదువుకొని,మంచి జీవితాన్ని గడపాలంటే ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి,పాఠశాల ఉపాధ్యాయులు ,మరియు పాలకీడు మండల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి

## . తహసిల్దార్ సరిత

## మన జీవితం మన చేతుల్లోనే ఎంపీడీవో హరి సింగ్.

## డ్రగ్స్ మహమ్మారి మత్తు లో పడి జీవితంలో నాశనం చేసుకోవద్దు యస్.ఐ.అజయ్ కుమార్

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు తల్లిదండ్రులు విద్యావంతులు ప్రజలు ప్రతి ఒక్కరు ప్రధాన భూమిక పోషించాలని నడిగూడెం మండల తాహసిల్దార్ సరిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నివారణకై ప్రభుత్వం చేపట్టిన నిర్వహించిన విద్యార్థుల ర్యాలీలో పాల్గొని ఆమె మాట్లాడారు .ఎంపీడీవో హరి సింగ్ మాట్లాడుతూ మన జీవితం మన చేతుల్లో ఉందని విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ముత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ జాగ్రత్త వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఏవో దేవప్రసాద్,ఏపీవో రవి చందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, మౌలానా అహ్మద్, కత్తి వెంకటేశ్వర్లు, పల్లె దవఖాన వైద్యుడు హరినాథ్ యూత్ నాయకుడు వేపూరి సుధీర్, పోలీసు సిబ్బంది అంగన్వాడి టీచర్లు విద్యార్థులు ఉన్నారు.



# బోనాల ఉత్సవాల సందర్భంగా బీసీ చేతి వృత్తుల వస్తువుల ప్రదర్శన అమ్మకాలు

## -జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ హెచ్ఎండిఏ గ్రౌండ్ లో బీసీ చేతి వృత్తుల వస్తువుల ప్రదర్శన అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 25 నుంచి జూన్ 29 వరకు జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఎగ్జిబిషన్ లో కుమ్మరి మేదరి నేత/చేనేత వడ్రంగి కమ్మరి పూసల వెనుకబడిన తరగతులకు చెందిన చేతివృత్తుల వారు స్వయంగా తయారు చేసినటువంటి వస్తువుల ప్రదర్శన అమ్మకాలు ఉంటాయన్నారు. ఈ ప్రదర్శనకు అందరూ ఆహ్వానితులని అధిక సంఖ్యలో పాల్గొనాలని బీసీ అభివృద్ధి అధికారిణి కోరారు.

# డ్రగ్స్ మహమ్మారిని నిషేధించే బాధ్యత మన అందరిదీ

చేర్యాల, అక్షిత ప్రతినిధి: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం చేర్యాల ఎస్ఐ నీరేష్ , ముస్త్యాల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో ర్యాలీ మరియు మానవాహారం నిర్వహించి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడడం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్ మరియు మారకద్రవ్యాల నిషేధించే బాధ్యత మనందరి బాధ్యత అని, డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం, మారకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎవరైనా గంజాయి తీసుకున్న, లేక గంజాయి, డ్రగ్స్ అమ్మినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కాల్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత

## ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి




**మిర్యాలగూడ, జూన్ 26 అక్షిత ప్రతినిధి :**

విద్యార్థులు, యువత డ్రగ్స్ నిర్మూలనలో బాధ్యత వహించాలని తమ జీవితాలను, సమాజాన్ని డ్రగ్స్ బారిన పడకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కాపాడుకోవాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ ఎల్.మహేశ్వర్రెడ్డి సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక కేవీఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎక్సైజ్ శాఖ, కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, యాంటి డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎమ్. శివకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ప్రివెన్షన్ ఈస్ బెటర్ దెన్ క్యూర్ అంటూ అందరూ డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని శివకృష్ణ పేర్కొన్నారు. ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా డ్రగ్స్ అమ్మడం కానీ కొనడం గమనిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ జి.నరేష్, ఐక్యూఎసి కోఆర్డినేటర్ పి.నాగరాజు, లావణ్య ఎస్ఐ, పర్వీన్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## సిఐటియు నాయకుడు రొండి శ్రీనివాస్



**అక్షిత న్యూస్,వేములపల్లి:**

కేంద్రప్రభుత్వంఅమలుచేయడానికి సిద్ధమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని, జులై 9 న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్ల తో కలిసి వైద్యాధికారి డా. సుచరిత కు సర్వత్రిక సమ్మె నోటీసు అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి,కార్మికుల భద్రతకు,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలనుసాధించుకున్నారన్నారు.కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంట్ లో పెట్టి మూజువాణి ఓటుతో ఆమోధించి మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చిందన్నారు. కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పర్చడానికి,కార్పొరేట్ ల ఆదాయాలను మరింత రెట్టింపు చేసి,కార్మిక వర్గం రక్తాన్ని పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఇప్పటికే దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రపక్షంగా ఉన్నటువంటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలను పూర్తైనా సందర్భంలో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలుచేస్తుందన్నారు.కాంగ్రెసు పాలిత కర్ణాటక,రాజస్థాన్ లలో నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు రంగం సిద్ధం చేశారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పటికీ,కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బడుల్లో మౌలిక వసతులు కల్పించాలి

## బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా ఉపాధ్యక్షులు కట్టా విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్నప్పటికి ఇప్పటివరకు విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందించకపోగా మౌలిక వసతులు కల్పించకపోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం అన్నారు. మ ధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న పాత బిల్లులు వెం టనే విడుదల చేసి నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించేలా ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించనిపక్షంలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశా ఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామనిఅయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు మాతంగి విజయ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోలు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ వారి సౌజన్యంతో క్రీడా పరికరాలు అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి ఆట వస్తువులు అందజేసిన లయన్స్ క్లబ్, స్నేహ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం నాగరాజు, లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ ప్రెసిడెంట్ మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కుమారస్వామి, ట్రెజరర్ డి.సత్యనారాయణ, జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్ , పాఠశాల ఉపాధ్యాయులు , మరియు గ్రామ యువత నరేష్, శ్రీకాంత్, పరశురాములు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం...

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు గురువారం నాడు ఎం డి అసిఫ్ ఎస్సై రాజగోపాల్పేట, దంత వైద్యుడు శ్రీనివాస్, అక్కెనపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కలసి మాదకద్రవ్యాల వాడకం వలన జరిగే అనర్థాలను స్టూడెంట్స్ కి వివరిస్తూ మత్తు ను యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని విద్యార్థులకు, అవగాహన కల్పిస్తు పిల్లలు ఏం చేస్తున్నారో ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతు మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నమన్నరు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉందని గంజాయి వంటి మత్తు నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదన్నారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సాంక్షన్ అయినందున, గురువారం చేర్యాల మండలం ఆకునూరు, కాశ గుడిసెల గ్రామాలోని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఆకునూరు గ్రామానికి చెందిన తాటికొండ రాములు 25,000, ఎండి పర్వీన్ 25,000, కాశ గుడిసెల గ్రామంలో షేక్ అజ్మత్ 15000, వేల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, చేర్యాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు, ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల రాజు గౌడ్, కాశ గుడిసెల గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె షరీఫ్, మాజీ సర్పంచ్ ఎస్.కె సమీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెద్ల మాధవరెడ్డి, ఎండి హైమత్, కోహినేని నరసయ్య, పార్టీ సీనియర్ నాయకులు తాటికొండ రాములు, జంబుల వెంకట్ రెడ్డి, వెలగల రఘువీర్, రణం శ్రీకాంత్, అనుముల రాజశేఖర్ రెడ్డి , ఎల్ల దామోదర్, అజ్జు, కమల్, ఎక్రమొద్దీన్, ఖలీం, పాషా, సత్యం, నసీర్, అవ్వల్ శ్రీను, బాలరాజు, నరేష్, తొల్ల వేణు, కనుకయ్య, మల్లేశం, శివ, దావూద్, లింగం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.